# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ శనివారం, 14 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 129 పేజీలు 11 వెల : 6/-


## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భరోసా

**రెగ్యులర్ ఉద్యోగులు వచ్చినా తీసివేయం:దామోదర**

**మరో 323 పోస్టుల భర్తీకి మంత్రి హామీ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంట్రాక్ట్ ఏఎన్ఎం ఉద్యోగులకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భరోసా ఇచ్చారు. రెగ్యులర్ ఉద్యోగులు వచ్చినప్పటికీ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఉద్యోగాల నుంచి తీసివేయబోమని ఆయన స్పష్టతనిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తనను కలిసిన ఏఎన్ఎంలతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కోరగా.. ఉద్యోగాల రెగ్యులరైజేషన్ అంశం కోర్టు పరిధిలో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఏఎన్ఎం రెగ్యులర్ పోస్టుల భర్తీకి ఈ నెల 29న జరిగే పరీక్షను యధావిధిగా నిర్వహిస్తామన్నారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు 30 మార్కులు వెయిటేజీగా ఇస్తున్నామని, పరీక్షకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు. పోస్టుల సంఖ్యను పెంచాలని ఏఎన్ఎంలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చిన 1,931 పోస్టులకు అదనంగా 323 పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రెగ్యులర్ ఉద్యోగం రానివారిని చివరివరకూ కాంట్రాక్ట్ ఉద్యోగంలో కొనసాగిస్తామని మంత్రి స్పష్టంచేశారు. కాగా మొత్తం పోస్టుల సంఖ్య 2,254కు చేరనుంది.



## ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి..

# మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కేనా?

- ఇప్పటికే రీమ్మడి జిల్లా నుంచి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు
- ఆశావాహులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, విప్ బీర్ల ఐలయ్య, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర నాయక్
- ఇద్దరు ఎంపీల మద్దతు ఎవరికి దక్కునో
- పదిమంది క్యాబినెట్ మంత్రులతో కొనసాగుతున్న ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్రంలో 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు పది సంవత్సరాల కేసీఆర్ పాలనను చూసి మార్పు కోరుకున్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని పక్కనపెట్టి కాంగ్రెస్‌కు పట్టం కట్టిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరగబోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడల్లా రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాలు భావించారు. ఈ మేరకు ఢిల్లీలో వారు లాబీఇంగ్ నిర్వహించడమే గాక ఎవరి ప్రయత్నాలు వారు వారికున్న గాడ్ ఫాదర్స్ ద్వారా ముమ్మర ప్రయత్నాలు జరిపిన విషయం తెలిసిందే. సుదీర్ఘకాలానంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు, పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృషి చేశారు. జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. సీనియర్ నాయకులు క్యాబినెట్ మంత్రులుగా కొలువు తీరిన అనంతరం మిగతా మంత్రివర్గ పదవులకోసం మంత్రివర్గ విస్తరణలో అవకాశం లభిస్తుందని ఆశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, అధికారులు గత రెండు రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న విషయం తెలిసింది. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు నిధుల కోసం నిరంతరం కేంద్ర మంత్రులతో కలుస్తున్న విషయం కూడా రాష్ట్ర ప్రజలకు పత్రిక ముఖం ద ా ్వ ం ా తెలుసుకుంటున్నారు. అంతేగాక మంత్రివర్గ విస్తరణ కోసం ఏఐసీసీ ముఖ్య నాయ కులతో న ం ౖ వ ది ం వ ు ల ు జరుతున్నయ విషయం తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి పదవులు ఆశించే ఎమ్మెల్యేలు ఇప్పటికే ఢిల్లీలో మకాం వేసి వారి వారి కున్న పలుకబడి ప్రకారం ప్రయత్నాలు జరుపుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా చెందిన సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఇప్పటికే క్యాబినెట్ మంత్రులుగా కొనసాగుతున్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో నలుగురు అగ్రవర్ణాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఇద్దరు బీసీ ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎస్సీ ఎమ్మెల్యేలు, ఒకరు ఆదివాసి ఎమ్మెల్యే కాగా మరొకరు వెల్మ ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రులుగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్గొండకు చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. నల్లగొండ జిల్లా బ్రాహ్మణ ఎల్లంల గ్రామానికి చెందిన రాజగోపాల్ రెడ్డి 1967లో జన్మించారు. తన రాజకీయ జీవితాన్ని 2009లో ప్రారంభించి డి లిమిటేషన్‌లో భాగంగా ఏర్పడిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం శాసనసభ మండలి సభ్యులుగా కొనసాగారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా బరిలో దిగి విజయం సాధించారు. 2 ఆగస్టు 2022లో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రి అమిత్ షా సమక్షంలో బీజేపీలో చేరారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి రాజీనామా చేసి అప్పటి తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ మాణిక్యరావు ఠాక్రే సమక్షంలో 27 అక్టోబర్ 2023న కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ విడుదల చేసిన మలిదశ లిస్టులో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై మునుగోడు నియోజకవర్గంలో హోరాహోరీ జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై విజయం సాధించారు. పార్టీలో చేరే ముందు తనకు మంత్రి పదవి ఇస్తారన్న వాగ్దానంతోనే తాను కాంగ్రెస్‌లో చేరినట్లు అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. తదనంతరం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇన్‌చార్జిగా వ్యవహరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర వహించారు. మంత్రి పదవి ఆశించే వారిలో ఒకరైన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీసీ యాదవ్ సామాజిక వర్గానికి చెందిన అతను. ఐలయ్య 6 జూన్ 1975లో యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో జన్మించారు. విద్యార్థి దశ నుండే ఎన్ఎస్‌యుఐ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల భువనగిరి నుండి డిగ్రీ పూర్తి చేశారు. 2006లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా కొనసాగారు. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి బీఆర్ఎస్ అభ్యర్థి పై ఘనవిజయం సాధించారు. అప్పటినుంచి ప్రజలకు కావాల్సిన సేవా కార్యక్రమాలను గ్రామ గ్రామాన విస్తృతంగా పర్యటిస్తూ ప్రజాభిమానాన్ని చురగొడుతున్నారు. మంత్రిపదవి ఆశించే మరొకరైన మునుగోడు ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర నాయక్ (బాలు నాయక్) ఒకరు. ఇతను ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన అతను. 1973 లో మదిగొండ గ్రామం దేవరకొండ మండలంలో జన్మించారు. కాంగ్రెస్‌లో క్రియాశీల రాజకీయాలలో పాల్గొంటూ అంచలంచెలు ఎదిగారు. 1994లో జరిగిన శాస్త్ర మెయినికలో మునుగోడు నియోజకవర్గం నుండి బరిలో దిగి ఆ నియోజకవర్గంలో బలమైన సీపీఐ అభ్యర్థిపై స్వల్ప మెజారిటీతో ఓటమిపాలయ్యారు. 2014లో బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో ఘర్ వాపసి ద్వారా కాంగ్రెస్‌లో చేరారు. 2023లో జరిగిన శాశ్వతం ఎన్నికల్లో దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి విజయం సాధించారు. ఎస్టీ కోటాలో తనకు మంత్రి అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో చోటు చేసుకున్న ఊహాగానాల ఈ మధ్యలో జరగబోవు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఒకరికి చోటు దక్కుతుందా, ఒకవేళ చోటు దక్కితే జిల్లాకు చెందిన ఇద్దరు ఎంపీలు, ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఎవరికి మద్దతు పలకనున్నారో వేచి చూడాల్సిందే. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులకు మంత్రి పదవులు వరిస్తాయా వేచి చూడాల్సిందే. మంత్రివర్గ విస్తరణతో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూడా పెండిరగ్‌లో ఉన్న 57 నామినేట్ కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులను కూడా భర్తీ చేసేందుకు అధిష్టానం అనుమతి ఇస్తుందా వేచి చూడాల్సిందే..



## అల్లు అర్జున్ అరెస్ట్

- 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు
- హైకోర్టు మధ్యంతర బెయిల్ విడుదల ప్రక్రియ ఆలస్యం
- రాత్రికి చంచల్‌గూడ జైల్లోనే..!
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో..




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన కేసులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ నెల 4న హైదరాబాద్ ముషీరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 మూవీ ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం విదితమే. ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనలో మృతురాలి భర్త భాస్కర్ ఫిర్యాదు మేరకు నటుడు అల్లు అర్జున్, సినిమా యూనిట్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో థియేటర్ యాజమాన్యంతోపాటు ఇద్దరు మేనేజర్లను ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. తాజాగా ఏ11 నిందితుడిగా ఉన్న అల్లు అర్జున్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, సినీప్రముఖులు, బంధుమిత్రులు భారీగా తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అల్లు అర్జున్ నివాసంతోపాటు చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్, నాంపల్లి, హైకోర్టు పరిసరాలల్లో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఉదయం జూబ్లీహిల్స్‌లోని హీరో అల్లు అర్జున్ నివాసానికి వెళ్లిన చిక్కడపల్లి పోలీసులు 11:45గంటలకు అరెస్టు చేశారు. అక్కడి నుంచి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అభిమానులు, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి అల్లు అరవింద్, పలువురు దర్శకులు స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్‌పై 105, 118(1) రెడ్ విత్ 3/5 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి, గాంధీ ఆస్పత్రిలో వైద్యపరీక్షల అనంతరం నాంపల్లి కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. తొక్కిసలాటకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయనకు ఎలాంటి సంబంధమూ లేదని, కేసును కొట్టివేయాలంటూ అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. దీనిపై పోలీసులు సైతం బలంగా వాదనలు వినిపించారు. ప్రిమియర్ షోకు మాత్రమే అనుమతులు ఇచ్చామని, హీరో,

మిగతా 11లో..

## వెనకబడిన జిల్లాల గ్రాంట్ 1800 కోట్లు ఇవ్వండి

- తెలంగాణకు ఆర్థిక చేయూతనివ్వండి
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేయండి
- కేంద్ర మంత్రులు నిర్మల, వైష్ణవ్‌కు సీఎం వినతి
- ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లు ఇప్పించండి



న్యూఢిల్లీ : తెలంగాణకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రైల్వే ప్రాజెక్టులనూ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి.. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని వెనకబడిన జిల్లాలకు ఇచ్చే గ్రాంట్ రూ.1800 కోట్లు పెండింగ్‌లో ఉందని, ఆ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్‌భవన్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ తదితతర ఉమ్మడి సంస్థల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.703.43 కోట్లు భరించిందని, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.408.49 కోట్లను చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఆ డబ్బు చెల్లింపునకు ఏపీ సమ్మతించినా.. నేటికీ ఇవ్వలేదని, ఆ నిధులను వడ్డీతో సహా చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రుణాల పంపిణీలో తెలంగాణ నుంచి రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలిచ్చిందని రేవంత్ తెలిపారు. దీనిపై పునఃసమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను 2014-15లో కేంద్రం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కేటాయించిందని తెలిపారు. పునర్విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందన్నారు. వాటిని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

**కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేయండి**

మిగతా 11లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
14-12-2024


## శభాష్ పోలీస్.. బస్సులో మర్చిపోయిన డబ్బులను అందించిన రుద్రూర్ పోలీసులు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:
ఒకప్పుడు పోలీసులు అంటే డబ్బులు వసూలు చేస్తారనే ఆరోపణలు ఉండేవి. కానీ పోలీసుల్లో సైతం నిజాయితీ ఉందని పోలీసులను నమ్మచ్చని నిరూపించారు. బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ పోలీసులు. కోటగిరిమండలంలోని కారేగావ్ గ్రామానికి చెందిన నరహరి లలిత అనే మహిళ బాన్సువాడ లో బోధన్ డిపో కు చెందిన బస్సులో వస్తుంది. రుద్రూర్ బస్టాండ్ లో దిగిన సదరు మహిళ తన వెంట ఉన్న రూ 40 వేల నగదు తో పాటు బంగారం ఉన్న సంచిని బస్సులో మర్చి పోయింది. మహిళ దిగిన బస్సు అక్కడి నుండి వెళ్లి పోయిన అనంతరం సంచి కనపడక పోవడంతో కేకలు వేసి కుప్పకూలి పోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సురేష్, కానిస్టేబుల్ గజేందర్ లు మహిళ వద్దకు వెళ్లి విషయం అడిగి తెలుసుకున్నారు. వెంటనే వారు స్పందించి బస్సును ఆపి మరిచిన సంచిని ఆమెకు అప్పగించి భరోసా కల్పించారు. పోలీసుల పనితీరును ప్రజలు మెచ్చుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.

## సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం
రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో లిరాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళ్లు ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, నేడు కూసుమంచి మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని,16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని, మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీలకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కొర్ల సంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ మాజీ సర్పంచ్ కుర్ల సంగారెడ్డి కూతురు, మనుమడు, ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ ఎమ్మెల్యే ,ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం కొర్ల సంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని, తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారు లేని లోటును తట్టుకునే శక్తి, యుక్తులు, వారి కుటుంబ సభ్యులకు కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట బాన్సువాడ మాజీ సర్పంచ్ మాసాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ పాత బాలకృష్ణ గుప్తా ,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లూరు సాయిలు, తదితరులు, ఉన్నారు.

## నేడు సాలూర,ఎడపల్లి మండలాల్లో ఎమ్మెల్యే పర్యటన...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
సాలూర, ఎడపల్లి మండలాల్లో నేడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప ర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. ఉదయం 10గంటలకు ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన అంబులెన్సును ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. అనంతరం 11గంటలకు సాలూర మండల కేంద్రంలో కొత్త అంబులెన్సును ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## సీతంపేట ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు సీతంపేట ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఇబ్బందులు కలగకుండా కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం, క్రీడా ప్రాంగణం చుట్టూ నూతన ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ కు సంబంధించిన కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు,మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు, పాఠశాల హెచ్ యం సుజాత, ప్రధానోపాధ్యాయులు సహదేవ్, శ్రీనివాసరావు మరియు గ్రామ పెద్దలు బయ్యాన వెంకయ్య మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా6వ మహాసభలు విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని




తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ఆరవ మహాసభలను విజయవంతం చేయాలని, డిసెంబర్14,15'వ తేదీల్లో సత్తుపల్లి లో జరిగే మహాసభలకు చింతకాని మండలం నుండి పాల్గొనడానికి ఎక్కువమంది సభ్యులుమరియు కార్యకర్తలు హాజరుకావాలని చింతకాని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడిఎస్ వి రమణ , తోటకూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాతర్ల పాడు హై స్కూల్ నందు భోజన విరామ సమయంలో జిల్లా మహాసభల పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమం మండల కోశాధికారి యు.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సభ్యులు రాజయ్య , జయకర్ , కృష్ణ ప్రసాద్ , శ్రీను ,సైదేశ్వరావు ,పి నాగేశ్వరావు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన పగిళ్ళపల్లి అప్పమ్మకు అనారోగ్య కారణంగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు పెట్టుకున్నారు వారికి 60 వేల రూపాయలు చెక్కు మంజూరు అయినది. గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు ఆమెకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పగిళ్ళపల్లి నారాయణ మట్టా రవి మట్టా మల్లయ్య మట్టా శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముందు చూపించిన విధంగా మాకు రెండు ద్వారాలు కేటాయించాల్సిందే

- రామ్ కిషన్ రావు చొరవతోనే అపార్ట్మెంట్ లో ఫ్లాట్ కొనుగోలు చేశాం
- ఎమ్మెల్సీ కవిత మామ ఐన రామ్ కిషన్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నాడు
- సంబంధంలేని నగేష్ అనే వ్యక్తిని పావులా వాడుకుంటున్నాడు
- పార్టీలో ఎన్నడు కనిపించని ఇతను కాంగ్రెస్ పార్టీ నాయకుడిని అంటూ పార్టీని బదనాం చేస్తున్నాడు
- గత ప్రభుత్వ హయాంలో రామ్ కిషన్ రావు చేసిన అక్రమ కబ్జాల చిట్టా త్వరలో ఆధారాలతో బయటపెడతాం
- నాసిరకంతో అపార్ట్మెంట్ నిర్మించిన అటల్ బిల్డర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి
- సమస్య పరిష్కరించకుంటే దేనికైనా వెనకాడబోము
- ఆర్కేఆర్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అడ్వైజర్ గాదరి గోపి




టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ బైపాస్ రోడ్డు మార్గంలో ఉన్న ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్ ఫ్లాట్లు కొనుగోలు చేసే క్రమంలో చూపించిన విధంగా రెండు రోడ్డు ద్వారాల మార్గం ఇవ్వాల్సిందేనని అపార్ట్మెంట్ అసోసియేషన్ అడ్వైజర్ గాదరి గోపి అన్నారు. అపార్ట్మెంట్ ఫ్లాట్లు కొనుగోలు ముందు చెప్పింది చూపించింది ఒకటి, కొనుగోలు తర్వాత చేసేది మరో రకంగా ఉందని ఆరోపిస్తున్నారు. దారి ఉందని తమను నమ్మించి మోసం చేసి రోడ్డుపై పడేసారని ఆర్కేఆర్ అపార్ట్మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ కలెక్టరేట్ బైపాస్ రోడ్ లో గల ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్స్ కు బైపాస్ రోడ్డు నుంచి దారి ఉందని నమ్మించి అపార్ట్మెంట్స్ లోని ఫ్లాట్ లను అమ్మిన బిల్డర్ మోసం చేశాడని ఆర్కే ఆర్ అపార్ట్మెంట్స్ వాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అపార్ట్మెంట్ కమిటీ అడ్వైజర్ గాదరి గోపి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత మామ ఐన రామ్ కిషన్ రావు తన అనుచర బలగంతో బెదిరిస్తూ అపార్ట్మెంట్స్ వైపు ఉన్న ప్రధాన ద్వారం రోడ్డును కబ్జా చేస్తున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే అపార్ట్మెంట్ నివాసితుల పైన దాడులకు పాల్పడుతున్నారన్నారు. దీనికి సంబంధించి అంతకు ముందు రోజైన గురువారం ప్రెస్ క్లబ్ లో నగేష్ అనే వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయించి ఇది తన వ్యక్తిగత విషయమని, ఇందులో ఎమ్మెల్సి కవిత కుటుంబానికి, వాళ్ల మామకు ఎటువంటి సంబంధం లేదని చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అతను చూపించిన డాక్యుమెంట్లలో అతనితో పాటు రాం కిషన్ రావు కొడుకు అరుణ్, మరో ముగ్గురు యజమానులుగా ఉన్నట్లు ఆధారాలు చూపించారు. అంతేకాకుండా నగేష్ అనే వ్యక్తి తాను కాంగ్రెస్ పార్టీ నాయకుడిని చెప్పుకుంటూ ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీని ఆసరాగా తీసుకొని బద్నాం చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటివరకు ఎన్నడు కాంగ్రెస్ పార్టీలో కనిపించని నగేష్ అధికార పార్టీని ఇలా అబాసు పాలు చేయడం సరికాదన్నారు. అయితే అపార్ట్మెంట్ కు రోడ్డు ఉందని నమ్మించి, నాణ్యత లేకుండా నాసిరకంతో అపార్ట్మెంట్ ను నిర్మించి తమకు అప్పగించిన అటల్ బిల్డర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్ లో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ఫ్లాట్లను కొనుగోలు చేసి కుటుంబాలతో నివాసం ఉంటున్నామన్నారు. కొనుగోలు చేసే సమయంలో ఎలాంటి విషయాలు చెప్పకుండా ఇప్పుడు ఒక గేటు నుంచే వెళ్లాలని గత మంగళవారం రాత్రి నుంచి ఇబ్బందులకు గురిచేస్తూ గేటును మూసేందుకు రామ్ కిషన్ రావు అనుచరులు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ వాసుల తరపున వెళ్లి అడిగేందుకు ప్రయత్నిస్తే గోపి అనే వ్యక్తిని కొట్టేందుకు ప్రయత్నం చేశారని అపార్ట్మెంట్ వాసులు చెబుతున్నారు. అమ్మేటప్పుడు పక్కనే ఉన్న రామ్ కిషన్ రావు ఇప్పుడు మాట తప్పి ఇలా మనుషులను పంపి భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదని మండిపడ్డారు. ప్రధాన ద్వారాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్న రామ్ కిషన్ రావు పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అపార్ట్మెంట్ వాసులు కోరుతున్నారు. తెర వెనుక ఉండి తెర ముందు వేరే వ్యక్తులను పంపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు అని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల అర్ కె అర్ టవర్స్ బిల్డింగ్ ముందున్న రోడ్డును కబ్జా చేశారని, ఆ ప్రాంతంలో ప్లాట్లు చేసి కవిత మామ అతని అంచరులు విక్రయించుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న తమపై దళితులను చూడకుండా ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ దాడులకు దిగుతున్నారని బాధితులు మండిపడుతున్నారు. దీనిపై ఇటు ప్రభుత్వం అటు అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, భూమిని కబ్జా కాకుండా చూడాలని, అపార్ట్మెంట్ వాసులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని అపార్ట్మెంట్ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇకపోతే గతంలో అధికారంలో ఉన్న పార్టీ అండదండలతో రామ్ కిషన్ రావు చేసిన అక్రమ కబ్జాల చిట్టా ఆధారాలతో త్వరలో బయటపెడతామని అన్నారు. ఏది ఏమైనప్పటికీ తమ సమస్య పరిష్కారం అయ్యేవిధంగా సంబంధిత శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆకాష్ శర్మ, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షురాలు నవనీత, ఆర్కేఆర్ అపార్ట్మెంట్ ఫ్లాట్స్ యజమానులు, మహిళలు పాల్గొన్నారు.

## నాగులవంచ సబ్‌సెంటర్‌లో విహెచ్‌ఎస్ ఎన్ సి మీటింగ్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
నాగులవంచ సబ్‌సెంటర్‌లో విహెచ్‌ఎస్ ఎన్ సి మీటింగ్ కార్యక్రమం లో చలి కలాం లో పాటించవలిసిన జాగ్రత్తలు, బి.పి,షుగర్ పేషెంట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు శ్వాసకోశ వ్యాధుల భారీ పడకుండా పరిపూర్ణమైన ఆహారం తీసుకోవాలని కోరారు. కార్యక్రమం లో డాక్టర్ అల్తాఫ్, డాక్టర్ వేణు మాధవ్, హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణ రావు, జ్యోతి రత్న,ఏఎన్ఎం సుజాత ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
14-12-2024




# నాగమడుగు, లెండి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

**భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు**

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం నిజాం సాగర్ మండలంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా యాసంగి పంటల సాగుకు భారీ నీటి పారు దల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తో కలిసిశుక్రవారం నీటిని దిగువకు విడుదల చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ. నియోజకవర్గంలో ప్రజలు ఎక్కువగా వ్యవ సాయం మీద ఆధారపడి జీవనంసాగిస్తున్నారని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు జుక్కల్ నియోజకవర్గంలో ఉన్నప్పటికీ కేవలం 3,600 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుం దని అన్నారు. కాబట్టి నాగమడుగు,లెండి ప్రాజెక్టులు పూర్తి చేస్తే జుక్కల్ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని మంత్రికివిజ్ఞప్తిచేశారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు నిర్మించిన నాటి నుండి నేటి వరకునిర్వహణ లేదని,కాలువలలో చెట్లు, ముళ్ల పొదలతో పూడిపోయాయని మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. కాలువలలో పూడికలు తీసి మరమ్మతులు చేపట్టాలని మంత్రి ని కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిమాట్లాడుతూ వందేళ్ల చరిత్ర గల నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని, వందేళ్ల పైబడిన నిజాంసాగర్ చెక్కు చెదరకుండా దృఢంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ల నీటిపారుదలరంగంలో భారీ అవినీతి అక్రమాలు చేసి నష్టంచేకూర్చిందన్నారు.ప్రాజెక్టులపై 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి కొత్త ఆయకట్టుకు నీరు అందించలేదనివిమర్శించారు.మాది రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతులకు, వ్యవసాయానికి, నీటి పారుదలరంగానికి అధికప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం నుండి ఒక్కనీటి బొట్టుఉపయోగించకుండా 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి మన వరి రైతులు దేశంలోనే రికార్డు సృష్టించారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్నాలకు బోనస్ఇచ్చామన్నారు.అదేవిధంగా పంటల భీమాను పునః ప్రారంభిస్తామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు అందించే విధంగా ప్రణాళికలతో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు విజ్ఞప్తి మేరకు నాగమడుగు ప్రాజెక్టు ను త్వరలోనే పూర్తి చేస్తామని, లెండి ప్రాజెక్టు పనుల గురించి మహారాష్ట్ర ప్రభుత్వం అధికారులతో మాట్లాతానని, అవస రమైతే నేనే అక్కడికి వెళ్లి ప్రాజెక్టు పనులు ప్రారంభిం చేలా చర్యలుచేపడతామని హామీ ఇచ్చారు.పార్లమెంట్ సమావేశాల అనంతరం ఉమ్మడి నిజామాబాద్జిల్లాప్రజాప్రతినిధులతో నీటి పారుదల రంగం, ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వ హిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయసలహాదారులు,బాన్సువాడనియోజకవర్గశాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి , బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తోపాటు సంబంధిత ఇరిగేషన్అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీకుటుంబసభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్**
సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన ఐతరాజు లింగమ్మ అనారోగ్య కారణంతో గత పది రోజుల క్రితం మరణించడం జరిగింది. వారి దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యం లింగమ్మ కుమారులైన జంగయ్య,శ్రీనివాస్ లకు అందజేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని ధైర్యం కల్పిస్తూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గడ్డం మల్లయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,గడ్డం ముత్తయ్య,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చుక్క సైదులు,కానుగుల వెంకటయ్య, ఐతరాజు భిక్షం,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఏనుగును కలిసిన రవి నాయక్



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం తండా ఎస్టీ సీనియర్ నాయకులు మూడ్ రవి ఏనుగు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాన్సువాడ ) మాజీ ఎమ్మెల్యే ను శుక్రవారం తన పంటపొలంవద్దమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది తమ తండా అభివృద్ధికి అన్ని విధాల సహాయసహకారాలుఅందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలక్రిష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, పఠాన్ అంజాద్ ఖాన్ , తదితరులు, పాల్గొనడం జరిగింది.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్.. : బిజెపి ధ్వజం..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లను అమలు చేయడంలో విఫల మైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనిస్తున్నా రని అన్నారు. కల్యాణ లక్ష్మి ,రైతు భరోసా ,విద్యార్థులకు స్కూటీల పంపిణీ, ఇందిరమ్మ గృహాల నిర్మాణం పథకం హామీలను ఇచ్చి సంవత్సరం దాటిన ఒక్క పథకాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ పాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి,అడ్లూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ యోగేష్, పట్టణ అధ్యక్షుడు బాలరాజు, మండలాల అధ్యక్షులు మనోహర్,సరిన్, గోపికృష్ణ, ఇంద్రకరణ్, ప్రవీణ్, నాయకులు ముద్దా ఇర్వంత్ రావ్, మేక సంతోష్, రామరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి సన్మానించిన పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగానిజాంసాగర్ ప్రాజెక్టుకు వచ్చిన భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ ఇంచార్జ్ )మాజీ ఎమ్మెల్యే తో కలిసి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద శాలువాతో ఘనంగా సన్మానించిన పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (బాన్సువాడ ఉద్యమ ఫోరం డివిజన్ప్రధానసలహాదారు ,కాంగ్రెస్సీని యర్నా యకులు )సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నె విట్టల్, మజీద్ మాజీ సదర్ దాడిగా అహ్మద్ ,మాజీ వార్డ్ సభ్యులు ఎర్రోళ్ల సాయిలు, సీనియర్ నాయకులు పోతురాజు లింగం, మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొనడంజరిగింది.

# మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు ప్రారంభం

**త్వరలో మరికొన్ని సర్వీసులు మీసేవలో**

**జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలి**

**ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్ కుమార్**




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**
కొత్తగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి 6 రకాల సర్వీసులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి 2 రకాల సర్వీసులు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుంచి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్ కుమార్ తెలిపారు.

**అందుబాటులోకి వచ్చిన సర్వీసులు ఇవే**

1.గ్యాప్ సర్టిఫికేట్ (రెవిన్యూ)
2.నేమ్ చేంజ్ అఫ్ సిటిజెన్ (రెవిన్యూ)
3.లోకల్ కాండిడేట్ సర్టిఫికేట్ (రెవిన్యూ)
4.మైనారిటీ సర్టిఫికేట్ (రెవిన్యూ)
5.సర్టిఫికేట్ పునః జారీ (ఆదాయం కులం) (రెవిన్యూ)
6.క్రీమీ లేయర్, నాన్-క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (రెవిన్యూ)
7.సీనియర్ సిటిజెన్ మెయిన్టనేన్సు మోనిటరింగ్ సిస్టం అప్లికేషను ( డబ్ల్యూ సి డి సీ ఎస్ )
8.వన్యప్రాణులచే చంపబడిన మానవ/పశువులకు పరిహారంనకు అప్లికేషను (ఫారెస్ట్)
9.సామిల్/టింబర్ డిపో ఫ్రెష్ రెన్యువల్ కు అప్లికేషను (ఫారెస్ట్) ఇవి అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్ గూగుల్ మీట్ ద్వారా జిల్లా లోని మీసేవ కేంద్ర యజమానులకు నూతన సర్వీసులపై అవగాహన కల్పించారు. ఎటువంటి సంబంధిత పత్రాలు నమోదు చేయాలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా మీ సేవ సెంటర్ కి వచ్చిన ప్రతి సిటిజెన్ కి నూతన సర్వీసుల గురించి అవగాహన కల్పించాలని మీసేవ ఆపరేటర్లని ఆదేశించారు. ఎటువంటి తప్పులు లేకుండా అప్లికేషను చేయాలని, ప్రతి ఒక్క మీసేవ సెంటర్లో సిటిజెన్ చార్టర్, మీసేవ ఫ్లెక్సీస్, స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరఖాస్తుదారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువగా తీసుకున్నట్లయితే చర్యలు తీసుకుంటామని మీసేవ కేంద్ర యజమానులను హెచ్చరించారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి**
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మార్గశిర మాసం త్రయోదశిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నందీశ్వరునికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, కమిటీ సభ్యులు ఉన్నారు.

## కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులకు ఎగనామం.. విదేశాలల్లో మకాం..!

**ఉమ్మడి జిల్లాల్లో 150 మందికి పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులు విదేశాలల్లో మకాం..**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉపాధ్యాయుల పోస్టులు కాళీ..**

**ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించాల్సినఉపాధ్యాయులు ఎంచక్కావిదేశాలల్లో ఎంజాయ్చే స్తున్నారని ఆల్ ఇండియాస్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా నియామకమై పేద విద్యార్థులకు విద్యబుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు వారికీఉన్నసెలవులనూఉ పయోగించుకొని విదేశాలకువెళ్తున్నారన్నారు. దీంతో ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.ఉమ్మడి జిల్లాల్లో 150పైగా ఉపాధ్యాయులు ప్రస్తుతం విదేశాలల్లో ఉన్నట్లు తెలుస్తుంది.పిల్లలు విదేశాలల్లో ఉన్నారు అనే సాకుతో సీనియర్ ఉపాధ్యాయులు విదేశాలకు వెళ్తున్నారు.వారికి ఉన్న సెలవులు వృధాగా పోనివ్వకుండ విదేశాలకు వెళ్లి సెలవులను వాడుకుంటూ పేద మధ్యతరగతి విద్యార్థులకు మాత్రం అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా డుమ్మ కొడుతున్న ఉపాధ్యాయు లకు విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరనే విమర్శలు వినిపి స్తునాయని ఆయన పేర్కొన్నారు.కొంత మంది అనుమతులు తీసుకోని గైర్హాజరు అవుతుండగా మరి కొంత మంది ఎలాంటిఅనుమతులుతీసుకోకుండానే పాఠశాలలకు దుమ్మాలు కొడుతున్నారు.కావున ఇలాంటి ప్రభుత్వ ఉపాధ్యాయులపై వెంటనే జిల్లా ఉన్నత అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు తగ్గిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి న్యాయం చేయాలని నిరుద్యోగ యువతుల ధర్నా

**నిరసన తెలుపుతున్న బాధిత యువతులను అరెస్టు చేసిన పోలీసులు**



**టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్**
నారాయణపురం మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్ లో కేర్ టేకర్ ఉద్యోగానికి మెరిట్ లిస్టులో ఉన్న వారిని కాదని అర్హత లేని వారికి ఉద్యోగం కేటాయించాలని ధర్నా చేసిన బాధిత యువతులు. నిరసన వ్యక్తం చేస్తున్న యువతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు..

## నిజాంసాగర్ నీటిని విడుదల చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ మండలం లోని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా యాసంగి పంటల సాగుకు శుక్రవారం నీటిని విడుదల చేసిన భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియో జకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి ,జుక్కల్ శాసనస భ్యులు తోటలక్ష్మీకాంతారావు ,బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,ఇరిగేషన్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
14-12-2024



# సంక్షేమ వసతి గృహాల్లో నేడు డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాలు

**వీ.సీ ద్వారా అధికారులతో ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలి**

**ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సంక్షేమ అధికారులకు ఆదేశం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, స్కూళ్లలో ఈ కార్యక్రమమును పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఆర్సిఓ లు, ఎంపీడీఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సాయంత్రం బాల్కొండ తహశీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ గురుకులాలు, హాస్టల్ లలో 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జిల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు, వసతి గృహాలలోని విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేస్తారని తెలిపారు. అందుకు అనుగుణంగా కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు పాఠశాలల తనిఖీ, మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు విద్యార్థులతో ఇష్టాగోష్టి, సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఒంటి గంట వరకు కామన్ డైట్ బ్యానర్ ఆవిష్కరణ, హ్యాండ్ బుక్ విడుదల, ముఖ్య అతిథి ప్రసంగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా, శుభ్రతను పాటిస్తూ, నాణ్యమైన సరుకులు ఆహార పదార్థాలను వినియోగిస్తున్నారా అన్నది పరిశీలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏవైనా సమస్యలు గుర్తిస్తే వాటిని పొందుపరుస్తూ తనకు నివేదికలు సమర్పించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులతో పనులు చేయించకూడదని, ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అధికారి ఇకనుంచి వారంలో కనీసం ఒకటి, రెండు సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సమీక్షిస్తూ.. ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియ పూర్తయ్యేలా వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వాస్తవ వివరాలను సేకరిస్తూ మొబైల్ యాప్ లో పొందుపరచాలని సూచించారు ప్రస్తుతం సేకరించే వివరాలు వచ్చే నాలుగేళ్ల పాటు ప్రభుత్వం పరిగణలోకి తీసుకోనున్నందున సర్వేను జాగ్రత్తగా నిర్వహిస్తూ దరఖాస్తుదారులకు సంబంధించిన పూర్తి వివరాలను యాప్ లో అప్లోడ్ చేయాలని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్, ఆర్డీవోలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, జిల్లా ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వాణ జరగాలి

**ఆల్ఫోర్స్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ రవికుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ కళాశాల నిర్వహణ జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమాలపూడి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది కళాశాల యాజమాన్యంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు ప్రతి కార్యాలయ రిజిస్టర్లన్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా చూడాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రతి అంశమ్ పై శ్రద్ధ క వహించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫోటో సంతకము తప్పిదం సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, డేటాను సారి చేసి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించినా ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసు కుంటామని అన్నారు. కళాశాల ఆవరణతో పాటు తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్నిబాన్సువాడనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన గాండ్ల సాయిలు ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, మంత్రి గణేష్ ,మాజీ సర్పంచులు వెంకటరమణ, సుభాష్ ,భాను గౌడ్, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు జీవన భృతి అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బీడీ కార్మికులకు షరతులు లేకుండా 4000 జీవనభృతి అందించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో బీడీ కార్మికులతో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనేనెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో భూమేష్, మేఘన, గంగామణి, సావిత్రి, తదితరులు, పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన... సొంత పార్టీ కార్యకర్త ముందస్తు అరెస్ట్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నేడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిజం సాగర్ పర్యటనలో భాగంగా సొంత కార్యకర్తలను మాజీ జెడ్పిటిసి జయ ప్రదీప్ ను శుక్రవారం తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కష్టకాలంలో పార్టీ జెండా ను భుజం పై మోసి పార్టీని అధికారంలోకి తీసు కొస్తే, ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అరెస్టులతో మాకఇచ్చేబహుమతి ఇదేనా అని కార్యకర్త లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఢిల్లీలో కేంద్రం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ కల్చర్ రాష్ట్రానికి కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నివేదిక అందించడం జరిగిందని ఎంపీ సురేష్ షెట్కర్ తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,తదితరులున్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

**జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులంతా ధర్నా చౌక్ వద్ద మానవహారం**

**సమస్యలు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తాం..**

**సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఏళ్లుగా శ్రమ దోపిడికి గురవుతున్న సమగ్ర శిక్ష సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిజామాబాద్ లో ఎన్ టి ఆర్ చౌరస్తాలో మానవ హారం చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి.. మాట తప్పానని... మాట కోసం తలనైనా నరుకుంటా కానీ మాట తప్పరన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు హనుమకొండాలో ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలి అని టి ఎస్ ఎస్ యు ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ మాధవ్, సమగ్ర శిక్షా అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా దీక్షా శిబిరం వరకు మహా ర్యాలీ, మానవహారం నిర్వహించి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న తమ సమస్యల పరిష్కారం పై ఊసే లేదన్నారు. న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు స్పష్టం చేశారు. నాయకులు మద్దతు ప్రకటన చేసి సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేదంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల చాలా అమానుషంగా ప్రవర్తన చేసి ఆధునిక బానిసలుగా చూడటం తప్పు వెంటనే వారిని క్రమంబద్ధికరణ చేయాలనీ డిమాండ్ చేశారు. మా జిల్లా, రాష్ట్ర సంఘం మీ వెంట ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, కోశాధికారి ప్రసాద్, పవిత్రన్, రాజు, ప్రకాష్ గంగాధర్, గంగామణి, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.


## నసురుల్లాబాద్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం ప్రెస్ క్లబ్నూతనకార్యవర్గాన్నిశుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ముతకుంట వేణుగోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులుగా శ్రీరామ్రాజాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా పడమటి నగేష్, కోశాధికారిగా కొండ ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా కప్పల రమేష్, సలహా దారులుగా మహబూబ్, వంగా శ్రీధర్ గౌడ్, జి .సంతోష్ కుమార్, ఠాగూర్ భవాని సింగ్, కార్యవర్గ సభ్యులుగా హనుమాన్లు, మల్లేష్, మహేష్ గౌడ్, ఎండి మహబూబ్, లను ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులకు శాలువాతో ఘనంగా సత్కరించిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## అకాడమిక్ సెల్ మెంబర్‌గా డాక్టర్ కొత్వాల్ తుకారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రిటైర్డ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన్ ప్రిన్సిపాల్, స్థానికి విద్యావేత్త డా. యం. తుకారాం కి ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ , పీజీ కాలేజీకి అకాడమిక్ సెల్ మెంబెర్ గా ఎక్స్టర్నల్ అకాడమిషియన్ విద్యావేత్త కేటగిరిలో 3సంవత్సరాల కాలపరిమితికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు , బాన్సువాడ శాసనసభ్యులు, డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రికమెండ్ చేయగా శుక్రవారం ఉత్తర్వులు అందినాయి. అందుకు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి డా. తుకారాం ధన్యవాదములు తెలిపారు. అప్పగించిన బాధ్యతకు సంపూర్ణ స్థాయిలో న్యాయంచేకూరుస్తానని ఆయన భరోసా వ్యక్తం చేశారు.

## గురుస్వాములకు ఘన సన్మానం..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సువర్ణభూమి శబరిమల మహాపాదయాత్ర పూర్తిచేసుకుని బాన్సువాడకు క్షేమంగా చేరుకున్న స్వాములందరికీ శుక్రవారం ఉదయం బాన్సువాడ అయ్యప్పస్వామి ఆలయం గురుస్వామి బిజగం శంకర్ గురుస్వామి, లక్ష్మీనారాయణ స్వామి, తాటి ప్రశాంత్ స్వామి, పాదయాత్ర చేసి వచ్చినస్వాములకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా మల్లికార్జున గురుస్వామి తన ఇంట్లో పూజ సందర్భంగా పాదయాత్ర చేసి వచ్చిన స్వాములకు పెద్ద ఎత్తున సన్మానం చేసి వారి అనుభవాలను భక్తులకు తెలిసే విధంగా స్టేజిను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి అనుభవాలను భక్తులకు తెలిసే విధంగా పాదయాత్ర విషయాలు తెలిసే విధంగా అందరితో మాట్లాడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాదయాత్ర చేసి వచ్చిన స్వాములు బాన్సువాడ పెద్ద గురుస్వామి బిజిగం శంకర్ గురుస్వామి, తాటి ప్రశాంత్ గురుస్వామి, ఇంకా చాలామంది స్వాములు భక్తులు మధ్యన ఘనంగా కార్యక్రమం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలి

**శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన అప్లికేషన్స్ లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు అప్లై చేసుకున్న 3944 అర్హులను గుర్తించి మొబైల్ యాప్ ద్వారా ఎంట్రీ చేసుకోవాలని వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సమాచారం కొరకు మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ వీరకుమార్, బిల్ కలెక్టర్ సోహెల్ లను సంప్రదించాలన్నారు. పట్టణ ప్రజలు సంబంధిత అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

TIMES OF VARTHA (13-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/14/2024 7:53 AM Page 5



## డ్రగ్స్,ట్రాఫిక్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



డ్రగ్స్,ట్రాఫిక్,సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని సీఐ వెంకటనారాయణ అన్నారు.బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేలాల్ గ్రామంలో ప్రజలకు పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపద్దని సూచించారు. అతివేగం అనర్థాలకు దారితీస్తుంది అన్నారు. ట్రాపిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని సూచించారు.

## స్థానికత ఆధారంగా ఉద్యోగులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలి

**టీఎన్జీవోస్ తరపున ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలి**

**కేంద్ర బాధ్యులను కోరిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుమన్, శేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ ఉత్తర్వు 317 ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు స్థానికత ఆధారంగా ఉద్యోగులందరినీ సొంత జిల్లాలకు బదిలీ చేసి తగిన న్యాయం చేకూర్చాలని నిజామాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు నాశెట్టి సుమన్ కుమార్, నీటి కుంట శేఖర్ కోరారు. టిఎన్జీవో కేంద్ర కార్యాలయంలో శాసనమండలి సభ్యులు కోదండరాం ఆధ్వర్యంలో.. టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్. ఎమ్. హుస్సేనీ అధ్యక్షతన 317 జీవోపై ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశానికి, టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన హాజరై 317 జీవో బాధితుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. స్థానికత ఆధారంగా ఉద్యోగులందర్నీ సొంత జిల్లాలకు త్వరగా బదిలీలు చేసి ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ నిజామాబాద్ జిల్లా తరపున కోరారు. సమావేశంలో టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టీఎన్జీవో కేంద్ర సంఘ సహాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, వివిధ సంఘాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.


## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

సబ్ స్టేషన్లలో నెలవారి మరమ్మత్తుల కొరకు గాను నేడు ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్ పేర్కొన్నారు.రెంజల్ మండలంలోని నీల గ్రామంలో ఎడపల్లి మండల కేంద్రంలో,బోధన్ మండలంలోని పెగడపల్లి, ఊట్పల్లి, చిన్నమావంది గ్రామాలలో నేటి సాయంత్రం 3నుండి 5గంటల వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు,పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. సాయంత్రం ఐదు తర్వాత విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు. ప్రతి నెల రెండవ శనివారం విద్యుత్ మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేయునట్లు ఆయన తెలిపారు.

## రాణాకలాన్ లో తాళం వేసిన ఇంట్లో చోరీ..

**వెండి.. పట్టు చీరల అపహరణ...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తాళం వేసివున్న ఉన్న ఇంటి తాళాలు ధ్వంసం చేసి వెండితో పాటు పట్టుచీరలను దోచుకెళ్లిన సంఘటన ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో మోపాల కృష్ణ అనే వ్యక్తి ఇంటి తాళాలు పగల గొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.మోపాల కృష్ణ వృత్తిరీత్యా నిజామాబాదు పట్టణంలో నివాసముంటున్నారు.ఈక్రమంలో తమ ఇంటికి తాళం వేసి వెళ్లారు.తాళం వేసి ఉండడాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ఇంట్లో ఉన్న బీరువాలను ద్వ%శీ%సం చేసి ఇంట్లోఉన్న విలువైన వెండితో పాటు పట్టుచీరలను దొంగలు ఎత్తుకెళ్లినట్టు బాదితులు వెల్లడించిచారు. విషయం తెలుసుకున్న ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైవంశీకృష్ణ రెడ్డి తెలిపారు.





# వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు

**నీటి పారుదల శాఖ బలోపేతం కోసం సమూల ప్రక్షాళన**

**శ్రీరాంసాగర్, నిజాంసాగర్ కు పూర్వవైభవం చేకూరుస్తాం**

**రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**ఎస్సారెస్పీ ప్రాజెక్టు సందర్శన**

**ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో**

**పూడికతీత జరిపిస్తామని వెల్లడి**

**ఎమ్మెల్యేలతో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష**





టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎమ్మెల్యేలు పి. సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులతో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శ్రీరాంసాగర్ జలాశయం స్థితిగతులను అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఎస్సారెస్పీ ద్వారా గడిచిన ఐదేళ్లుగా వానాకాలం, యాసంగి సీజన్లలో ఆయకట్టు పరిధిలోని పది జిల్లాలలో ప్రతి ఏడాది సగటున 12.5 లక్షల ఎకరాలకు సాగు జలాలు అందించగలిగామని తెలిపారు. కాకతీయ, సరస్వతి, లక్ష్మి కాలువల ద్వారా విడుదల చేస్తున్న సాగు, తాగునీటి వివరాలు, ఎస్సారెస్పీ ఆధారంగా ఎత్తిపోతల పథకాలకు అందుతున్న జలాలు తదితర అంశాలను మంత్రి చర్చించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకం తీరుతెన్నులపై ఆరా తీశారు. ఎస్సారెస్పీ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు చేపట్టాల్సిన పనుల గురించి చర్చించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణను సమర్ధవంతంగా చేపట్టాలని, ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే సస్పెండ్ చేసేందుకు వెనుకాడబోమని ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డిల అభ్యర్థన మేరకు ప్రాణహిత-చేవెళ్ల 21వ ప్యాకేజీ అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను కేటాయిస్తామని అన్నారు.

### ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులకు పూర్వ వైభవం చేకూరుస్తాం

సమీక్ష అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.., నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని చారిత్రాత్మకమైన శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులకు పూర్వవైభవం చేకూరుస్తామని అన్నారు. 112 టీఎంసీల నీటి నిలువ కెపాసిటీ కలిగిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం ప్రస్తుతం 80 టీఎంసీలకు పడిపోయిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఎస్సారెస్పీలో పూడికతీత పనులు చేపట్టి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంపొందిస్తామని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన నీటి పారుదల రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు ఇరిగేషన్ శాఖలో సమూల ప్రక్షాళన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందులో భాగంగానే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోని నీటిపారుదల శాఖలో 700 మంది ఏ.ఈలను కొత్తగా నియమించామని, 1800 మంది లష్కర్లను పొరుగు సేవల పద్ధతిలో నియమించామని మంత్రి వివరించారు. మరో 1300 పోస్టుల భర్తీ కోసం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు లేఖ రాశామని తెలిపారు. గత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను అప్పుల రూపంలో తెచ్చి ప్రాజెక్టుల పేరిట వెచ్చించినప్పటికీ, రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని మంత్రి ఆక్షేపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందిస్తూ రైతులకు మేలు చేకూర్చాలనే లక్ష్యంతో ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వపరంగా ఖర్చు పెట్టే ప్రతి పైసా రైతుకు మేలు చేకూర్చాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమని మంత్రి ఉత్తంకుమార్ స్పష్టం చేశారు. కాళేశ్వరం ద్వారా చుక్క నీటిని వినియోగించుకోకుండానే రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ లో రికార్డు స్థాయిలో 66.07 లక్షల ఎకరాల విస్తీర్ణంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట సాగు అయ్యిందని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజకు కనీస మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని గుర్తు చేశారు. వచ్చే ఐదేళ్లు ప్రతి ఏటా ఖరీఫ్, యాసంగి సీజన్లలో సన్నాలకు 500 బోనస్ తప్పక చెల్లిస్తామని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని భరోసా కల్పించారు. సన్నాలలో ఏ రకం సన్న ధాన్యమైనా సరే, మద్దతు ధరతో పాటు బోనస్ వర్తింపజేస్తామని స్పష్టం చేశారు. అయితే, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్న మేరకు తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, బీపీటీ రకాలు సాగు చేయడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. వచ్చే సంక్రాంతి పండుగ తరువాత ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయనుందని వెల్లడించారు. సామాజిక న్యాయం మూలసూత్రంగా ప్రజాపాలన చేపట్టిన తమ ప్రభుత్వం, రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల వారి అభ్యున్నతికి పాటుపడుతూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అధికారం చేపట్టిన 10 నెలల వ్యవధిలోనే 55 వేల ఉద్యోగ నియామకాలు చేశామని, యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు హైదరాబాద్ లో అంతర్జాతీయ స్థాయి స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పామని, ఐటీఐలలో ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టి అప్ గ్రేడ్ చేశామని వివరించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, ఇరిగేషన్, సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, హెలికాప్టర్ ద్వారా ఎస్సారెస్పీ ప్రాజెక్టు వద్దకు చేరుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పూలబొకేలు అందించి ఘన స్వాగతం పలికారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన టియుసిఐ, పిడిఎస్‌యు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వారం రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, పిడిఎస్యు జిల్లా ప్రధానకార్యదర్శి కే.గణేష్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎం. సుధాకర్, కే. గణేష్ మాట్లాడుతూ ఎస్ఎస్ఎ, కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది సమస్యలను పరిష్కరించాలన్నారు. సుమారు 20 ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేకుండా పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్, కేజీబీవీ సిబ్బందికి, ఉద్యోగులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం రెగ్యులరైజ్ చేయాలన్నారు. తక్షణమే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులు భర్తీచేసి, పని భారం తగ్గించాలన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. వారి డిమాండ్ల సాధన ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. అవసరమైతే వారితో ప్రత్యక్షంగా ఆందోళనలో పాల్గొంటామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హేమలత, ప్రధాన కార్యదర్శి సుమలత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయురాలును వెంటనే సస్పెండ్ చేయాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ దుబ్బ హైస్కూల్లో విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయురాలును సస్పెండ్ చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో నీలం రామ చంద్రయ్య భవన్ లో పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా తప్పు చేస్తే మందలించాల్సింది పోయి చెయ్యి విరిగేలా కొట్టడం సరైనది కాదని, వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండడంతో ఇలాంటి ఘటన జరగటం ఆ విద్యార్థి జీవితంతో చెలగాటం ఆడటమేనని, విద్యార్థికి న్యాయం చేయాలని, ఉపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన చర్యలు బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారులపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు దేవిక, మనోజ్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడని..గ్రామస్తుల దాడి..

**చికిత్సపొందుతూ వ్యక్తి మృతి.. వీరన్న గుట్ట తండాలో ఉద్రిక్తత...**

**భారీగా పోలీసుల మొహరింపు....**





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

నిజామాబాదు జిల్లా రెంజల్ మండలంలో గురువారం రాత్రి షాకింగ్ ఘటన జరిగింది. మైనర్ బాలికతో ఓ 55 ఏండ్ల వ్యక్తి అసభ్యకర చర్యలకు పాల్పడ్డాడు. రెంజల్ మండలం వీరన్న గుట్ట తండాలో గురువారం రాత్రి ఒక బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై గ్రామస్తులు దాడి చేయడంతో ఆవ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.అతనిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.దీనితో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామస్తుల సమాచారం మేరకు వీరన్న గుట్ట తండా కు చెందిన రితావత్ రెడ్యానాయక్ గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహి స్తున్నాడు.గురువారం సాయంత్రం గ్రామానికిచెందిన 10 ఏండ్ల ఓ మైనర్ బాలిక కిరాణా దుకాణానికి వెళ్ళగా రితావత్ రెడ్యానాయక్ ఆ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపిస్త బాలిక తన కుటుంబ సభ్యులకు తెలిపింది. దీనితో ఆగ్రహించిన బాధిత బాలిక కుటుంబ సభ్యులు,కొందరు తాండావాసులు రెడ్యానాయక్ ను చితకబాదారు. అనంతరం రెంజల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే బాధిత బాలిక కుటుంబ సభ్యుల దాడిలో తీవ్రంగా గాయపడిన రెడ్యానాయక్ ను ఆసుపత్రికి తరలించారు.ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారు జామున చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. వీరన్న గుట్ట తాండాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ మేరకు బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసి ముందస్తుగా కొందరిని అదుపులోకి తీసుకున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
14-12-2024
6

### రాష్ట్ర పండుగ బతుకమ్మను అవమానించిన

# కాంగ్రెస్ నాయకులకు ఏం శిక్ష వేస్తారు..?

**ఆంబోతులను వదిలినట్లు ఆడబిడ్డలను అవమానించడానికి కాంగ్రెస్ నాయకులను వదిలిన సీఎం**

**ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా, రాహుల్ గాంధీ బతుకమ్మ శుభాకాంక్షలు చెప్పలేదా..?**

**ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీకి బతుకమ్మ గుర్తుకొస్తుంది**

**మేము బతుకమ్మను విశ్వవ్యాప్తం చేస్తే కాంగ్రెస్ బతుకమ్మను మరుగున పడేస్తోంది**

**ఎన్ని జీవోలు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా ఉద్యమ తెలంగాణ తల్లిని నిలుపుకుంటాం**

**ప్రజల ఆమోదం ఉన్నట్లయితే ఈ జీవోలు ఎందుకు..?**

**తెలంగాణ తల్లిపై జీవో జారీ చేయడం దారుణం.. ఘోరాతి ఘోరం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవమైన బతుకమ్మను అవమానిస్తూ, కించపరుచుతూ మాట్లాడిన మంత్రులు, కాంగ్రెస్ నాయకులకు ఏం శిక్ష వేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో సమైక్యాంధ్రను కోరుకున్న కాంగ్రెస్ నాయకులు ఎత్తుకున్న వాదనలను ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కొనసాగిస్తున్నారని విమర్శించారు. వాళ్లు కాంగ్రెస్ వాదులు... తెలంగాణవాదులు కాదు. వాళ్లకు ఎప్పుడూ కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యం తప్పా తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం కాదు. " అని స్పష్టం చేశారు. శుక్రవారం తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ బతుకమ్మ ఎత్తుకొని తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారని, ఎన్నికల సమయంలో ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ బతుకమ్మ ఎత్తుకొని శుభాకాంక్షలు చెప్పారని గుర్తు చేశారు. 1978లో వరంగల్ మహిళలతో కలిసి ఇందిరా గాంధీ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనడం ఒక మధుర స్మృతి అని ప్రియాంకా గాంధీ ట్వీట్ చేశారని చెప్పారు. భారత్ జోడో యాత్రతో తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డితో పాటు ఇతర నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారని చెప్పారు. అంటే.. ఓట్లు ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ నాయకులకు బతుకమ్మ గుర్తుకొస్తుందని, ఓట్ల కోసం ఎన్ని ఆటలైనా ఆడుతారని విమర్శించారు. ఓట్ల అయిపోయిన తర్వాత బతుకమ్మ ఎవరిదని, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకు ఉండాలని కాంగ్రెస్ నాయకులు వెర్రి ప్రశ్నలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

**ఊరూరా ఊరేగించి ఉద్యమ తల్లిని నిలుపుకుంటాం**

ఎన్ని జీవోలు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా ఊరే గించి మరీ మా ఉద్యమ తల్లిని నిలుపుకుంటామని తేల్చి చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ ఆధ్వర్యం లో వేల సంఖ్యలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకుంటామని ప్రకటించారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడానికి ప్రజల ఆమోదం ఉన్నట్లయితే జీవోతో పనేముందని అడిగారు. కేసులు పెడుతామని బెదిరించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎందుకింత పిరికితనమని నిలదీశారు. విగ్రహాన్ని కూడా రహస్యంగా తయారు చేయించారని విమర్శించారు. అంత రహస్యంగా విగ్రహాన్ని రూపొందించడానికి ఇదేమైనా ఫ్యూడల్ వ్యవస్థనా, నాజీ ప్రభుత్వమా అని అడిగారు.

## గుండారం జడ్పీహెచ్ఎస్‌లో అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలపై అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ రూరల్ మండల పరిధిలోని గుండారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సేవ్లా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఉపయోగాలు, అయోడిన్ లోపంతో పిల్లల్లో బుద్ధి మందగిస్తుందని సూచించారు. అదేవిధంగా శారీరిక ఎదుగుదల లోపించడం వంటి అనర్థాలు చోటు చేసుకుంటాయన్నారు. అదేవిధంగా పలు అంశాల పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే. సమత, జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హెూమేరా, జిహెచ్ఎం బి. అమర్నాథ్, డాక్టర్ కవిత, ప్రధానోపాధ్యాయుడు సాయిలు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ పథకంలో భాగంగా తులం బంగారం సైతం ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని సంవత్సరం కాలం గడుస్తున్న తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏద్దేవా చేసారు. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారి ఆశలు ఆడిఆశలుగా మారుతున్నాయి కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనికరించడం లేదు అన్నారు. కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాల పేరుతో ప్రజా ధనం వృధా చేయడం తప్ప రాష్ట్రానికి ఒరగపెట్టింది ఏమి లేదు అన్నారు. కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ తో తులం బంగారం ఇవ్వాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తానని పేర్కొన్నారు. చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదని, అప్పై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తున్నారు. అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 801మంది లబ్దిదారులకు రూ.8,01,92,916 కోట్ల విలువ గల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జంగయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



టైమ్స్ అఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్
సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కీ.శే పాక పెద్ద జంగయ్య గురువారం మరణించడంతో నేడు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న . వారితోపాటు గ్రామ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సాయం

**సబ్జా గోడ మీద నుండి కిందపడి తలకు బలమైన గాయం**

**రూ.5000 ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మందుల సామేల్**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)
తుంగతుర్తి పట్టణ కేంద్రంలోని తడకమల్ల సుధాకర్ (భవన నిర్మాణ కార్మికుడు) ప్రమాదవశాత్తూ గోడపై నుండి కిందపడితే తలకి బలమైన గాయం తగిలింది సర్జరీ అనంతరం వారి నివాసం లో తుంగతుర్తి శ్యాసన సభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు పరామర్శించి వారికి వారి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చి రూ.5000 వేల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కడియం పరమేష్, తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, మండల నాయకులు బొంకూరు జలంధర్, కలకోట్ల మల్లేష్,మంగళపల్లి నాగరాజు, బొంకూరి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## నేడే హలో కురుమ.. చలో కోకాపేట్ గోడ ప్రతుల ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
హైదరాబాద్ మహానగరంలోని కోకాపేట్ ప్రాంతంలో ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన దొడ్డి కొమరయ్య కురుమల ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్సవం డిసెంబర్ 14 శనివారం నాడు చేపట్టనున్నారు. అందుకు సంబంధించిన హలో కురుమ... చలో కోకాపేట్.. గోడ ప్రతులను కురుమ సంఘం బాన్సువాడ నియోజకవర్గం ప్రతినిధులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తో పాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లు విచ్చేసి మార్గదర్శకం చేయనున్నారని వారు పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గం తోపాటు ఉమ్మడి జిల్లాలోని లోని అన్ని మండలా లో ఉన్న కురుమ సోదరులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వ గౌండ, కురుమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు అన్నారం రమేష్ గౌండ, కురుమ సంఘం బాన్సువాడ నియోజకవర్గం అధ్యక్షులు గంగుల గంగారాం, కురుమ సంఘం జుక్కల్ నియోజకవర్గం యూత్ ఇంచార్జ్ హనుమాన్ హెూటల్ సాయిలు, కురుమ సంఘం బాన్సువాడ మండల అధ్యక్షుడు ఉప్పరి గారి బీర్ గౌండ, బాన్సువాడ కౌన్సిలర్, కురుమ సంఘం నాయకులు, ఉప్పరి గారి నర్సుగౌండ, తదితర కురుమ సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయించుకోవాలి

**మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్ యాదవ్:**

టైమ్స్ అఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల వెరిఫికేషన్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి అమరేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహ్మదాబాద్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ముత్యాల విజయ్ కుమార్ మునగాల గోవర్ధన్ మరియు గ్రామ ప్రజలు శ్రీకాంత్ మల్లేష్ ,శ్రీశైలం, రాజు రాములు, సాయిలు తదితరు లు



## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపివేయాలి



**సి పి యం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త మోతె
ప్రజల ప్రాణాలను మంటగలిపి, రైతుల పంట పొలాలను బీడు భూములుగా మార్చే ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వెంటనే ఆపి, కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు శుక్రవారం సిపిఎం మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని, దాని నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ రావి పహాడ్, కూడలి, సర్వారం గ్రామాలలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు నాయకత్వంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన శెట్టి గూడెం, సర్వారం, కూడలి, కోట పహాడ్, అప్పన్నగూడెం, బురకచర్ల గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇథనాల్ కంపెనీ వల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 12 కిలోమీటర్ల మేర మనుషులు నివాసం ఉండే పరిస్థితి లేదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని. దీంతో బంగార%శీ% పండే పంట భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్ధాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు బలయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ ఇథనాల్ కంపెనీ కి వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు మీదికి వచ్చి ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ప్రజలు రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో ప్రజలు కలిసి రావాలని కోరారు. ఈ పాద యాత్ర కు సంహిబవంగా డివైఎఫ్ఐ, మాజీ ప్రజా ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నిర్వహిస్తున్న పాదయాత్రకు డివైఎఫ్ఐ, మాజీ ప్రజా ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిళ్ళ నవీన్, కూడలి మాజీ సర్పంచ్ గోపి, సర్వారం ఎంపీటీసీ మేకల ఉమా శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీను, గుగులోతు కృష్ణ నాయక్, కొండ భాస్కర్, సోమ గాని మల్లయ్య, నాయకులు వెలుగు మధు చేగువేరా, ఎర్రబోయిన మల్సూర్, కోడి లింగయ్య, బానోత్ రమేష్, ములుకూరి మణెమ్మ, పొడపంగి ఈదయ్య, కొప్పు వెంకన్న, దాసరి వెంకన్న, వెలుగు కృష్ణ, పగిళ్ల సంగయ్య, ములకలపల్లి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/14/2024 7:53 AM Page 7



## యువత స్వశక్తి తో ఎదగాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి**

నేటి సమాజంలో యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో ఎదగాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ ఇన్చార్జి సీనియర్ జర్నలిస్ట్ కందుకూరు లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం నాడు తిరుమలగిరి మండలం వెలిశాల క్రాస్ రోడ్ వద్ద జర్నలిస్ట్ పిల్లి సందీప్ ఏర్పాటు చేసిన హైవే దాబాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగానికి ఎదురు చూడకుండా స్వతహాగా వ్యాపారాలను ప్రారంభించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఎవరికి తోచిన విధంగా వారు తన కాళ్లపై నిలబడాలని అన్నారు. హైవే దాబా సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఇందుకు మన అందరం పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైవే దాబా యజమాని పిల్లి సందీప్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు భైరబోయిన వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్, ఎండి రెహమాన్ అలీ, షేక్ చాంద్ పాషా, సుంకరి సుధీర్, కొమ్ము భాస్కర్, బేతు ప్రవీణ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## సంకెళ్లు వేసుకొని తీసుకెళ్లిన ప్రభుత్వం తీరును ఖండిస్తున్నాం

**హిర్య నాయక్ ఏమన్నా అయితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**మా భూములు ఇవ్వము అన్నందుకే మాపై కక్షగట్టి మమ్ములను జైలు పాలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.**

**లంబాడీలు అంటే ఇంత చిన్న చూపా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి**

**ఆంగోత్ చందూలాల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు**

**లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్**



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

లగచర్ల పులిచర్ల కుంట తండా కు చెందిన హీర్య నాయక్, మా భూములు ఇవ్వము అన్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా లంబాడీలపై పగబట్టి ఏదోరకంగా భయభ్రాంతులకు గురి చేసి భూములను తీసుకోవాలని, తన అన్న తిరుపతిరెడ్డి తో ప్రైవేట్ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని లంబాడి తండాలపై అక్కడి గిరిజన లంబాడీలపై భయభ్రాంతులకు గురి చేస్తున్నారని లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ ఒక ప్రకటనలో విమర్శించారు. శాంతి యుతంగా నిర్వహిస్తున్న తమ పోరాటాన్ని ఏదో రకంగా హింస మార్గంలో వచ్చేటట్టు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసి పోలీసులు కేసులు పెట్టించి పోలీస్ స్టేషన్లో రాత్రి మొత్తం చిత్రహింసలు గురిచేసి విపరీతంగా కొట్టి వారిని భయపెట్టి జైల్లో పెట్టి వారిని హింసించి వాళ్ళ భూములు లాక్కోవాలని చేస్తున్న ప్రయత్నాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి(ఎల్ హెచ్ పి ఎస్) తీవ్రంగా వ్యతిరేకిస్తున్న దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలకు అండగా ఉండాలి కానీ, భయభ్రాంతులకు గురిచేసి వారి ప్రాణాలతో చెలగాటం ఆడటం ఎంతవరకు సమాజము. లగచర్ల రైతు పై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిందనే హార్ట్ ఎటాక్ వస్తే హడావుడిన ఆసుపత్రికి తీసుకెళ్లాలి కానీ, (బేడిలు ) సంకెళ్లు వేసుకొని వారిని (దవఖానకు) హాస్పిటల్ తీసుకెళ్లడం అంటే ఏ విధంగా ఉందో ఈ ప్రభుత్వం తీరు మనకు అర్థ మవుతుందనీ అన్నారు. మానవత్వాన్ని మరిచిపోయి ఒక మృగంలాగా ప్రవర్తిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. లంబాడి రైతు హిర్యా నాయక్ కు ఏమన్నా జరిగితే పూర్తి బాధ్యత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించాలని, వెంటనే లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది. ఫార్మా విలేజ్ పేరుతో జీవోలను జారీ చేసిన ప్రభుత్వం తక్షణమే ఆ జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే లగచర్ల బాధిత లంబాడి రైతులను బేశరథుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లంబాడి హక్కుల పోరాట సమి తి డిమాండ్ చేస్తున్నది.

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం నాయక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు.

## గొల్ల కురుమల హక్కుల చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

**జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి శాతబోయిన రమేష్, కాడబోయిన లింగయ్య**

**రెండో విడత గొర్ల పంపిణీలో రెండు లక్షల నగదు బదలీ అమలు చేయాలి**



**టైమ్స్ఆఫ్ వార్త - హనుమకొండ**

గొర్ల కాపర్లు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, ఈనెల 19న హైదరాబాద్ లో జరిగే ధర్నాకు గొర్ల కాపర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాతబోయిన రమేష్, కాడబోయిన లింగయ్య షెఫర్డ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ ఏకశిల పార్క్ లో జిల్లా కమిటీ సమావేశం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 16నుండి అసెంబ్లీ సమావేశాలలో గొర్ల కాపర్ల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీకై ప్రత్యేక చర్చ తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి కావాల్సిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత డీడీలు వాపస్ ఇచ్చిందని వాపోయారు. దీంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రమాదాలలో ప్రతిరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం అందటంలేదన్నారు. ఉన్న వనరులు తగ్గిపోతున్నాయని తెలిపారు. శాఖలోని పశువైద్యాధికారులు, సిబ్బంది ఖాళీలను సకాలంలో భర్తీచేయడం లేదని, పశువైద్యుల పని వేళలు కూడా గొర్రెల పెంపకందార్లకు ఉపయోగకరంగా లేవన్నారు. రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నట్టల నివారణ మందులు ఇవ్వడంలేదని, పశు వైద్యశాలల్లో మందులు లేవని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో జీవాలకు కనీస వైద్యం అందటం లేదు. గొర్రెల పెంపకందార్ల సంహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. మహబూబ్ నగర్ డక్కని జాతి గొర్రెల పరిశోధనా కేంద్రాన్ని క్రమంగా ఎత్తివేస్తు గొర్ల కాపర్ల వృత్తిపై దెబ్బతీసే ప్రమాదం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, పోటు రాజకుమార్, తొట్టె భీమన్న, గంద్రకోట కుమార్, నల్లబట్ల చిన్నరాజు, బెల్లం ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సౌకర్యార్థం ఇసుక తరలింపుకు ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని గృహ అవసరాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో అవసరమైన ఇసుక తరలింపుకు వినియోగదారులతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తో కలిసి రెవెన్యూ, పంచాయతీ, రోడ్లు భవనాలు, భూగర్భ జల, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం జిల్లా అభివృద్ధి, ప్రజల సౌకర్యం కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల నుండి మరింత ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం వేంపల్లి, జైపూర్ మండలం వేలాల ఇసుక రిచ్ లకు పర్యావరణ అనుమతి తీసుకోవాలని, గ్రౌండ్ లెవెల్, ఫిజికల్ వెరిఫికేషన్, రీచ్ నిర్వహణకు ఇసుక నిల్వల భౌతిక అంచనా నివేదికల రూపకల్పనపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక అవసరాన్ని అంచనా నివేదిక రూపొందించాలని, ఇసుక రీచ్ లలో సిరిటేషన్ చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో ఇసుక సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, భవన నిర్మాణానికి దాదాపు 25 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉంటుందని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ, భూగర్భ జల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో డిసెంబర్ 15,16న జరుగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, అదనపు డిసిపి రాజు తో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులు, రూట్ అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఏఆర్ ఏసిపి సుందర్, రీజియన్ కో-ఆర్డినేటర్‌గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్‌రెడ్డి లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని సూచించారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలన్నారు. హాల్ టిక్కెట్‌పై గత 3 నెలల లోపు దిగిన ఫొటో అతికించాలని, హాల్ టిక్కెట్ ఏ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టిక్కెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకొని, గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించుకొని, వెబ్‌సైట్‌లో ఉన్న నమూనాలో సంతకం చేసి, ఇన్విజిలేటర్‌కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలను నిర్ధారించుకోవాలని, పరీక్షా సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్, డిజిటల్ గడియారాలు, బ్లూటూత్‌లు లోపలికి అనుమతించబడవన్నారు. హాల్‌టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓఎంఆర్ విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలన్నారు. ఈ నెల 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 16వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3, మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా అనికేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓఎంఆర్ షీట్‌లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి, పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చునని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

## మహిళా సమాఖ్య భవన ఏర్పాటుకు స్థల పరిశీలన

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా కేంద్రంలో మహిళ సమాఖ్య భవనం ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోగల పాత మంచిర్యాల ప్రాంతంలో మహిళ సమాఖ్య భవన ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందుకున్న బ్లడ్ డోనర్ కన్నె రాజు



**గన్నవరం,13డిసెంబర్, టైమ్స్ ఆఫ్ వార్త:**

గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై చేస్తున్న సేవలను గుర్తించి బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) గద్దర్ జాతీయ సేవా పురస్కారం 2024 అందుకున్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మమతా స్వచ్ఛంద సేవా సమితి ఫౌండర్ కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో సాయితేజ జూనియర్ కళాశాల పి.గన్నవరం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలలో వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించే స్వచ్ఛంద సంస్థలు, నాయకులు, కవులు, కళాకారులు, రక్తదాతలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా గాయకులకు ప్రజా యుద్ధనౌక గుమ్మడి విఠల్ రావు గద్దర్ జాతీయ సేవా పురస్కారం-2024 అవార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదానంపై సేవలందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ రిజర్వు (ఏ.ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) గత 20 సంవత్సరాలుగా స్వయంగా 35 సార్లు రక్తదానం చేయడం, తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,665 మందికి ఉచితంగా రక్తం అందించడం, 5రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం, దీనితోపాటు అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛ-భారత్, కరోనా (కోవిడ్-19) కష్టకాలంలో ప్లాస్మాదానం, ఆర్థికంగా సహాయం చేయడం, వృద్ధాశ్రమాలకు, క్రీడాకారులకు ఆర్థికంగా సహాయం చేయడం, ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఈ పురస్కారంకు ఎంపిక చేసి, పురస్కారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, మమతా స్వచ్ఛంద సేవా సమితి ఫౌండర్ కోరుకొండ జాన్ ల చేతుల మీదుగా గద్దర్ జాతీయ సేవా పురస్కారం-2024 ను అందుకోవడం జరిగిందన్నారు. ఈ పురస్కారం రక్తదాతలందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తనకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గురువులు, వరంగల్ పోలీస్ శాఖ, రక్తదాతలకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది

- పేద ప్రజల స్వంత ఇంటి కలను నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- ఎక్కడ ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదు
- అత్యంత పారదర్శకంగా సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానికుల సహకారంతో సర్వే నిర్వహించాలి
- ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుంది



జనగామ,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం పేద వర్గాల కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి జిల్లా అధికారులు, ఎంపిడివోలు, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఇందిరమ్మ ఇళ్ల ఆప్ సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద వర్గాలకు, ఇల్లు లేని నిరుపేదలకు, అర్హులైన వారికీ లబ్దికలిగేలా సర్వే నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటంబాల స్వంత ఇంటి కలను నిజం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రధాన కార్యక్రమంగా చేపట్టిందని తెలిపారు.

రాష్ట్రంలో ప్రతీ ఏడాది 4.50లక్షల ఇళ్లను నియోజకవర్గానికి 3వేల 500 చొప్పున కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగానే ప్రజా పాలన దరఖాస్తులలో ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు ఆప్ ద్వారా సర్వే చేస్తున్నామని, అయితే ప్రజాపాలన దరఖాస్తు చేసుకోని వారిని కూడా ఇప్పుడు దరఖాస్తు తీసుకొని వాటిని కూడా సర్వే చేయాలని తెలిపారు. జనగామ జిల్లా పరిధిలోకి వచ్చే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ 5 మండలాలలో 63వేల 420 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను, స్థానికులను కలుపుకొని వారి సహకారంతో సర్వే నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని అన్నారు. అవసరమైతే గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలో చాలా మంది ఇల్లు లేని వారు ఉన్నారని, అందులో ఉప కులాలు, సంచార జాతుల వారుకూడా ఉంటారని వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఇది చాలా పెద్ద ప్రక్రియ ఏమైనా చిన్న చిన్న సమస్యలు వస్తే ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపిడివోలు, స్పెషల్ ఆఫీసర్లు రోజుకు రెండు గ్రామాలలో పర్యటించాలని సూచించారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందాలంటే మనమందరం కలిసికట్టుగా సమిష్టిగా పని చెయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ నిబద్దతతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా అధికారులు, ఎంపిడివోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 22, 24 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలని ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శుక్రవారం ప్రకటనలో సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరిధాన్యం కొనుగోల కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 24. 74 కోట్ల రూపాయల నగదును సంబంధిత 1618 మంది రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 317 కొనుగోలు కేంద్రాలతో 25418.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 4932.240 మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం ఉందని, జిల్లాలో 21 రైస్ మిల్లులకు సిఎంఆర్ డెలివరీకి అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.

## పరకాల నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చేద్దాం

మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య లతో కలిసి రెండు జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గ అభివృద్ధి పదంలో నడిపించుటకు సమిష్టిగా రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారుల కృషి ఎంతో అవసరమని అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించుటకు మహిళా సాధికారత సాదించుటలో భాగంగా డైరీ ఫామ్ ఏర్పాటుకు దిశ నిర్దేశం చేయాలని అన్నారు. పరకాల నియోజక వర్గ అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహసీల్దార్లు పురమాయించాలని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరం అని ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డైరీ ఫాం అవసరముందన్నారు. ఊకల్, సంగెం, కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డైరీని సంధర్శించడమైనదని, అందులో దాదాపు 20 వేల మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తున్నారని, తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నారని అదే తరహాలో నియోజకవర్గం అభివృద్ధికి జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని అన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంబిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంబిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఎంబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసనగా శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎంబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, తన మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాన్ని సైతం నెరవేర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం అవుతున్న ఎంబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడమంటే ఇది బీసీ సమాజాన్ని మభ్యపెట్టడమే అవుతుందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎంబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు అక్కల రమేష్,శాఖపూరి భీమ్ సేన్, పంపరి వేణుగోపాల్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## జిఎం కార్యాలయ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో నెలకొన్న సమస్యలు, సిబ్బంది సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని ఏరియా జిఎం జి దేవేందర్ ను గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ కోరారు. శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయంలో యూనియన్ జిఎం కార్యాలయ పిట్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఏరియా జిఎం కార్యాలయానికి అదనంగా సైకిల్ షెడ్, క్రెచ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సృజన గీతిక, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బొమ్మ శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు సివి రమణ రావు, సభ్యులు ఎం అనంతలక్ష్మి, ఎండి గౌస్, ఇనుముల రాములు, బింగి సత్యనారాయణ, ఆర్ లక్ష్మణ్, టీ జ్యోతి, ఎం జలధి, సిహెచ్ సుమలత, ఎస్కె తాజుద్దీన్, లక్కాకుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డిసెంబర్ 23న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలకు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు పలు ఆటల పోటీలు, ఉత్తమ గ్రహాల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 18న పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో మహిళలకు త్రోబాల్, బాంబే బ్లాస్ట్ ఆటల పోటీలు, అనంతరం సాయంత్రం దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, దీపాలంకరణ పోటీల్లో పాల్గొనే మహిళలకు దీపాలలో నూనె సింగరేణి యాజమాన్యమై ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు 10 కన్సోలేషన్ బహుమతులను సింగరేణి డే రోజున నిర్వహించా కార్యక్రమంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీపాలంకరణ పోటీలో పాల్గొనే మహిళలు 7013359316 సెల్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా డిసెంబర్ 20 పర్యావరణంతో అందంగా అలంకరించిన గృహాలను సందర్శించి, వాటిలో ఉత్తమ గృహాలను ఎంపిక చేసి, గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతుల తోపాటు ఐదు కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు డిసెంబర్ 19 లోపు ఏరియా జిఎం కార్యాలయంలోని ఎన్విరాన్మెంట్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉత్తమ గృహాల ఎంపికలో పాల్గొనే వారు 9391791054 సెల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు. అదేవిధంగా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తినుబండారు స్టాల్స్, ప్రత్యేకమైన స్టాల్స్ ఏర్పాటు చేయదలచిన వారు ఏరియా జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో డిసెంబర్ 20 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అమరవీరులకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఘన నివాళులు

న్యూఢిల్లీ,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాకిస్థాన్ ప్రేరేపిత తీవ్రవాదుల దాడిలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. పాకిస్థాన్ ఐఎస్ఐ ప్రేరేపిత తీవ్రవాదులు 2001లో సరిగ్గా ఇదే రోజున (డిసెంబర్ 13వతేదీ) పార్లమెంటుపై దాడికి తెగబడిన విషయం తెలిసిందే. ఆ ముష్కరుల దాడిలో ప్రాణాలర్పించిన పార్లమెంట్ ఉద్యోగులు, భద్రతా సిబ్బందికి ప్రతిఏటా ఇదే రోజున వారి త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శుక్రవారం ఉదయం పార్లమెంట్ ఆవరణలో అమరవీరుల స్మృతి చిహ్నం వద్ద పూలుజల్లి ఘన నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



## ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వాములు కావాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామ్యం కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ ఆర్ అండ్ డి జిఎం ఆర్ నారాయణ రావు, ఏరియా జిఎం జి దేవేందర్ లు సూచించారు. 55వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏరియాలోని కేకే ఓసీపీ ని వారు ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రక్షణ కోసం ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను, పనిముట్లను వినియోగించుకొని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. ఈసందర్భంగా ఏరియా కమ్యూనికేషన్స్ సెల్ చే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ నిర్వహించిన లఘు నాటిక ప్రదర్శన ఉద్యోగులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఆర్ అండ్ డి డిజిఎం ఏఎల్ఎస్వి సునీల్ వర్మ, కార్పొరేట్ సెంటర్ స్టోర్స్ ఈ అండ్ ఎం డిజిఎం వి రామకృష్ణ, ఆర్జి 1 ఎస్ఎస్ఓ జి లక్ష్మీ రాజు, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ అడిషనల్ మేనేజర్ ఏ భాస్కరరావు, శ్రీరాంపూర్ ఆర్కే 8 డిస్పెన్సరీ డివై మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి లోకనాథ్ రెడ్డి, ఏరియా ఆర్ఆర్టీ సీనియర్ ఎంఎస్ టి కిషన్ రెడ్డి, మెకానికల్ ఫోర్మెన్స్ శ్రావణ్ కుమార్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, గని మేనేజర్ రామరాజు, సంక్షేమ అధికారి సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
14-12-2024


# అంతరిక్ష ప్రాజెక్టుల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్**

**బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ మహేందర్, ప్రిన్సిపాల్ సంజీవ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతరిక్ష పరిశోధనలో తమ ప్రతిభతో మరోసారి చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్, బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ మహేందర్, పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ లు ప్రశంసించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ, నాసా అనుబంధ నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాజెక్టు కార్యక్రమానికి ఈ పాఠశాల విద్యార్థులు మూడు ప్రాజెక్టులను రూపొందించారని తెలిపారు. ఈ ప్రాజెక్టులు భూమిపై జీవించడం అసాధ్యమైన పరిస్థితుల్లో, అంతరిక్షంలో జీవన మార్గాలపై దృష్టి సారించి రూపొందించబడ్డాయని వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య,ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాజెక్టులు గుర్తింపు పొందే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్,నాసా ఇంచార్జ్ క్రాంతి కిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సందడి చేస్తున్న ఓ భామ.. అయ్యో రామ.. చిత్ర యూనిట్

**రాంపూర్, కోమల్ల టోల్ గేట్, పెంబర్తి కాకతీయ కళాతోరణం వద్ద సినిమా షూటింగ్**

**ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్**



స్టేషన్ ఘనపూర్,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



ఓ భామ...అయ్యో రామ.. చిత్ర యూనిట్ షూటింగ్ సందర్భంగా సందడి చేశారు. శుక్రవా రం రాంపూర్, కోమల్ల టోల్ గేట్, పెంబర్తి కాకతీయ కళాతోరణం వద్ద సినిమా షూటింగ్ జరిపారు. కలర్ ఫోటో ఫేం హీరో సుహాస్, హీరోయిన్ మాళవిక, సహ హీరోయిన్ నయని పావని, కమెడియన్ సాత్విక్ ఆనంద్ లు నటీనటులుగా, హరీష్ నల్ల, ఆనంద్ గాదెగొని నిర్మాతలుగా, రామ్ గోదాల దర్శకత్వంలో పలు సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాకు ప్రొడక్షన్ మేనేజర్ గా పాలకుర్తి వాస్తవ్యుడు డాక్టర్ మేడారపు సుధాకర్ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఓ భామ అయ్యో రామ సినిమా చక్కటి ప్రేమ కథ చిత్రమని జనగామ జిల్లాలోని పలు లొకేషన్ లలో షూటింగ్ చేస్తున్నట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలి**

**పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**

పాలకుర్తి,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:







ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి మండలలోని వివిధ గ్రామాల నాయకులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్లు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ రాఘవరావు, ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

**ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవచూపి మెరుగైన వాద్యం అందించాలి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వాలు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నోచుకోలేదని, బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆసుపత్రి పై దృష్టి సారించి, బీద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ప్రజలకు అందిస్తున్న వైద్య వివరాలతో పాటు సౌకర్యాల గురించి అక్కడి పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఏడు మండలాల ప్రజలకు పెద్దదిక్కని, ఇక్కడికి తరచూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అనారోగ్య సమస్యలతో వస్తూ ఉంటారని, వారికి మెరుగైన వైద్యం అందడం లేదని, చిన్న చిన్న సమస్యలకు సైతం జిల్లా కేంద్రమైన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని తెలిపార. ఇక్కడ పనిచేసే డాక్టర్లు డిప్యూటేషన్ పై వచ్చారని, రెగ్యులర్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, జనరల్ సర్జన్ తోపాటు, మరో గైనకాలజిస్ట్ ను, స్టాప్ నర్సులను ఈ ఆసుపత్రిలో నియమించాలని, ఆసుపత్రిలో సిబ్బందిని పెంచాలని, 100 పడకల ఆసుపత్రికి ఉండవలసిన సౌకర్యాలు, వసతులతో పాటు, అన్ని రకాల వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తో పాటు మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ, రోగుల బాగోగులతో పాటు, ఆసుపత్రి అభివృద్ధికి కావలసిన నిధులను,వైద్యులను,సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అన్ని రకాలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగు పడాలంటే ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపి లు ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం తీసుకొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదవాడికి రోగం వస్తే ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లే వారి ఓట్లతో గెలిచిన పాలకులు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లే పద్ధతిని విరమించుకోవాలని సూచించారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి పైకి మాత్రం వంద పడకల ఏరియా ఆసుపత్రితో భవనాన్ని మాత్రమే నిర్మించారు కానీ లోపల ఎటువంటి సౌకర్యాలు లేవని ఆరోపించారు. ఇప్పటికైనా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి, ఆసుపత్రి పై దృష్టి సారించి, సరైన వైద్య నిపుణులతో పాటు, సరిపడు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఆధునాతన వైద్య పరికరాలు, సౌకర్యాలు, వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాలకు రిఫర్ చేసే పని లేకుండా ఇక్కడే అన్ని సౌకర్యాలతో ఉండేలా ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. లేని పక్షంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలోజు రామకృష్ణ,తొగారి రాహుల్, బాపు లు పాల్గొన్నారు.

# టెండర్ మారిందనే నెపంతో విధుల నుంచి తొలగింపు దుర్మార్గం

**కన్వేయన్స్ డ్రైవరును తిరిగి విధుల్లోకి తీసుకోవాలి**

**ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియా పరిధిలోని ఏరియా వర్క్ షాప్ లో డివైఎస్సి వాహనం కన్వియన్స్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నా సంతోష్ అనే కాంట్రాక్ట్ కన్వెయన్స్ డ్రైవర్ ని అకారణంగా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, టెండర్ మారిందనే నెపంతో విధుల నుండి తీసివేయడం దుర్మార్గమైన చర్య అని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఏరియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికుని తొలగింపు చర్యను సిఐటియు తీవ్రంగా ఖండి స్తుందని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా ఎంతో నమ్మకంతో, నిబద్ధతతో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ ను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. అధికారి వాహనం టెండర్ గడువు నవంబర్ 30తో ముగిసిందని, కొత్త టెండర్ డిసెంబరు 1 నుండి ప్రారంభం కాగా, ఈ వాహనానికి తానే యాజమానిని అని,తన వాహనాన్ని తానే నడుపు కుంటానంటూ, గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న సంతోష్ అనే డ్రైవర్ ను నిర్ధాక్షణంగా విధులనుండి తొలగించడం జరిగిందని వివరించారు. ఈవిషయమై అధికారులు స్పందించి, తొలగించిన కన్వియన్స్ డ్రైవర్ ని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికునికి మద్దతుగా నిరసన, ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ

**డాక్టర్ సాయి రమేష్, డాక్టర్ అనితా రెడ్డి**




హనుమకొండ,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ పౌండర్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్, దినేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల ముగింపు సంబరాలను అనురాగ్ సొసైటీ చైర్మన్, దినేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ పౌండర్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు, స్టెషనరీ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పిల్లలు పాటలు పాడి, డాన్స్ లు చేసి అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి రమేష్ మాట్లాడుతూ దివ్యాంగుల వారోత్సవాలు అంటే ముందుగా వారిని గౌరవించాలి, వారి ఎదుగు దలకు చేయ్యుతనీయాలి, వారి హక్కులని కాపాడాలని, అప్పుడే అవి నిజమైన దివ్యాంగుల సంబరాలవుతాయని అన్నారు. వీరికి ఏ సహాయ సహకారాలు కావాలన్న తాము చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకి అందరిలాగే వారసత్వపు హక్కు ఉంటుందని కానీ వారు ఏమి చేసుకుంటారని తల్లిదండ్రులు వారికి మిగతా పిల్లలకు ఇచ్చినట్లు ఇవ్వడం లేదని అది చాలా తప్పని తల్లిదండ్రుల తరువాత వీరు బతకడాని ఆ ఆస్తి ఎంతో భద్రతనిస్తుందని ఆస్తి ఉంటే వీరిని చూసుకోవడానికి ముందుకు వస్తారని దీనిపై అవగాహన ఎంతో అవసరం అన్నారు. మానసిక దివ్యాంగత కొంతైనా నిర్మూలన కావాలంటే మేనరికం, దగ్గర సంబంధాలతో పెళ్ళి చేయకూడదని, అలాగే గర్భముతో ఉన్న సమయంలో మహిళ అధిక ఒత్తిడికి గురికాకూడదని అన్నారు. దివ్యాంగుల ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ తప్పక అమలయ్యేలా ప్రభుత్వం చూడాలని, దివ్యాంగుల వారోత్సవాల సందర్భంగా దివ్యాంగుల హక్కుల గురించి గ్రామ స్తాయి నుండి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదే నిజమైన దివ్యాంగుల వారోత్సవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా చైర్మన్ సత్యనారాయణ, తెలంగాణ చైర్మన్ రామ్మోహన్, తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నవీన్, స్పందన నిర్వాహకులు సుచరిత, రాజేందర్ రెడ్డి, వసుధ, హరిత, ప్రభాకర్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు కోసం పార్టీలకతీతంగా మద్దతు ఇవ్వాలి

**బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత**

ఏటూరునాగారం,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత కోరారు. శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం 20148 మంది జనాభా కలిగిన ఏటూరునాగారం మున్సిపాలిటీ కాకపోవడానికి, మన ప్రాంత కాంగ్రెస్, తెరాస నాయకులతో పాటు మైదాన ప్రాంత నాయకులే ప్రధాన కారణం అన్నారు. ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులు అధికంగా మిర్చి, వరి ఇతర ధాన్యాల పంటలు పండించే రైతులకు వ్యవసాయ మార్కెట్ అందుబాటులో ఉండక పోవడానికి కాంగ్రెస్, తెరాస నాయకులే కారణమన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా మైదాన ప్రాంత నాయకులు 1952 హన్మంతరావు నుండి నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ, నీటి సరఫరా శాఖ మంత్రి, మైదాన ప్రాంత నాయకులు పాలకులు కావడం వలనే ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలు నివసించే ప్రాంతాలు కానీ, ప్రజలు కానీ అభివృద్ధి కాలేదని అన్నారు. ఇప్పటికైనా మైదానప్రాంత నాయకుల మాటలు నమ్మి మోసపోకుండా మన ప్రాంత అభివృద్ధి కోసం మున్సిపాలిటీలో వ్యసాయ మార్కెట్ కోసం చేసే పోరాటానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని కోరారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
14-12-2024


## కార్యకర్తల కు అండగా కాంగ్రెస్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బేగంపేటకు చెందిన నర్సింగరావు, అనారోగ్య కారణంతో ఎర్రగడ్డ దగ్గరలోని చర్చి హాస్పిటల్ లో జాయిన్ అయి చికిత్స పొందుతున్నారు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి నరసింగరావును పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అరుణ్, రమాదేవి, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



అనారోగ్యంతో మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. రాయపర్తి మండలంలోని కొలన్ పల్లి జయరాం తండా(కె) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లావుడ్యా వాసు నాయక్ తండ్రి లావుడ్యా రెడ్యానాయక్ శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుడి స్వగృహానికి చేరుకొని పార్థివదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యున్ని కలిసిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి

న్యూఢిల్లీ,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:




ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఎస్సీ కమిషన్ కార్యాలయంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాజేందర్ ను వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల్లో వివిధ వర్గాలచే ఇబ్బందులు ఎదుర్కుంటున్న ఎస్సీలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అట్టడుగు స్థాయిలో ఉన్న ఎస్సీ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎదిగే విధంగా ఇప్పుడు అవలంబిస్తున్న ఆర్థిక ప్రణాళికలను పరిశీలించి, ఇంకా మెరుగుపరిచే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు రామప్ప విద్యార్థుల ఎంపిక

హనుమకొండ,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:




రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు రామప్ప కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని డైరెక్టర్ కర్ణాకర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ 4వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ ఫర్ మెన్ డిసెంబర్ నెల మహబూబాబాద్, ఎన్టీఆర్ స్టేడియంలో జరగబోయే 4వ తెలంగాణ అంతర్జిల్లా బేస్ బాల్ ఛాంపియన్ షిప్ హన్మకొండ, భూపాలపల్లి జిల్లా జట్టుకు దినేష్, జ్ఞానేశ్వర్, సాయిచరణ్, రాకేష్, విక్రమ్, సామ్యూల్, సృజన్, అధిత్, గణేష్, ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే సీనియర్ ఇంటర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని కళాశాల డైరెక్టర్ కర్ణాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ కోచ్ కమల్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఎవో సతీష్, జోనల్ మేనేజర్ పూర్ణ చందర్ గౌడ్ అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కర్ణాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక అవడం గర్వంగా ఉందని, ఇంటర్ విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక కళాశాల రామప్ప కళాశాల అని అన్నారు.

# సరస్వతీ పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయండి

**భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలి**

**సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగులో అధికారులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం**

హైదరాబాద్,13డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఈ పుష్కరాలకు మన రాష్ట్రంతో పాటు, పక్క రాష్ట్ర భక్తులు కూడా వస్తారని, అందుచేత ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సరస్వతీ నదికి వచ్చే ఏడాది (2025లో) పుష్కరాలు రానున్న నేపథ్యంలో, పుష్కరాల నిర్వహణకు అధికారులు అంచనా నివేదికలు సిద్ధం చేయాలని ఆమె పేర్కొన్నారు. సరస్వతీ పుష్కరాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సమాచార, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో మంత్రి కొండా సురేఖ శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని తన పేషీలో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ఆలయ చరిత్ర ప్రకారం, గురు (బృహస్పతి) మిథున (మిథునం) రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు నిర్వహిస్తామని అధికారులు చెప్పగా, పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులను పలు వివరాలను మంత్రి అడిగారు. గతంలో సరస్వతీ పుష్కరాలకు దాదాపు 30 వేల మంది భక్తులు పుష్కర స్నానం చేశారని...ఈసారి 50 వేల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నామని మంత్రికి వివరించారు. ఆ మేరకు ఏర్పాట్లను చేయాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వెల్లడించారు. అయితే, చిన్న పిల్లలు, స్త్రీలు, వృద్ధులు ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి సురేఖ ప్రత్యేకంగా అడిగారు. వారికి ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారని ప్రశ్నించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రస్తుతం ఉన్నవారితో పాటు పుష్కరాలు జరిగే కాలపరిమితికి స్పెషల్ గా కొంతమందిని నియమించాలని స్థానిక కలెక్టర్, ఈఓని ఆదేశించారు. గ్రామీణ మంచినీటి శాఖ ద్వారా పట్టణంలోని ప్రధాన కూడళ్లు, గోదావరి, దేవాలయ పరిసర ప్రాంతాల్లో సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. భక్తులు స్నానాల కోసం నల్లాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కాళేశ్వరంలో అంతర్గత రోడ్లు తాత్కాలిక రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. 12 రోజుల పాటు ప్రతి రోజూ ఒక్కో రకమైన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రధాన రహదారికి మరమ్మతులు చేయాలని రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలను తొలగించాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వైద్య కేంద్రాలు పెట్టాలని, అత్యవసర వైద్య సేవలకు మహాదేవపూర్, కాటారంలలో ప్రత్యేక రూములు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు నిబద్ధతతో పనిచేసి 12 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయవంతం చేయాలని అన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరంలో అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పనుల విషయంలో ఎటువంటి ఇబ్బందులున్నా తనను సంప్రదించాలని, భక్తులకు మాత్రం ఎటువంటి ఆటంకం కలగవద్దని మంత్రి సురేఖ ప్రత్యేటకంగా చెప్పారు. ఈ రివ్యూ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణా రావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, కాళేశ్వరం ఆలయ ఈవో మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యవంతులు చేసేందుకే గ్రంథాలయాలు

**ప్రజలకు ఉపయోగపడే పుస్తకాల బండారం గ్రంథాలయం**

**భువనగిరి కేంద్ర లైబ్రరీ చైర్మెన్ గాలిప్రమాణ స్వీకారం చేసిన ఎండి అవేస్ చిస్తి**

**ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





అన్ని వర్గాల ప్రజలను చైతన్య వంతులుగా చేయడమే గాక విజ్ఞానవంతుల గా తీర్చిదిద్దేలకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కేంద్ర గ్రంథాలయ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఉపయోగాలు విలువైన సాహిత్యాన్ని, పుస్తకాలను, గ్రంథాలను భద్రపరచు ప్రదేశాలు గ్రంథాలయాలని వెల్లడించారు అందరూ వినియోగించుకొని విజ్ఞానవంతులు కావాలని కోరారు. తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజుద్దీన్ మాట్లాడుతూ 1911 లో పట్టాదంగా గ్రంథాలయాలను స్థాపించగా 1915 లో రామ్మోహన్ వెంకటరమణయ్య , అతి సంఘం తరపున ఇండియన్ లేబరేది జర్నల్ ను ప్రారంభించి గ్రంథాలయ ఉద్యమాన్ని అంకురార్పడే చేశారన్నారు. నాటి నుండి నేటి వరకు గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయని వివరించారు. ఎందరో మహానుభావులు లైబ్రరీల ద్వారా లభ్యమయ్యే పుస్తకాలను చదివి గొప్పవారు కాగలిగారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లైబ్రరీల అభివృద్ధికి పాటుపడుతుందని హామీ ఇచ్చారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటే అందరికీ ఉపయోగపడే పుస్తకాలతో పాటు సమాచార లను నిల్వ ఉంచేవి గ్రంథాలయాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు గ్రంథాలయానికి సందర్శించి విజ్ఞానాన్ని పొందాలని కోరారు. ఉద్యోగ అర్హత కోసం నిర్వహించే పరీక్షలకు కావలసిన పుస్తకాలను మెటీరియల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతాని వాటికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎండి అవేస్ చిస్తే మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో నేను చైర్మన్ పదవి పొందగలిగానని తెలిపారు. ఎమ్మెల్యే గారు నాకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన పరిధిలోని 16 గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడతానని వివరించారు. పోటీ తత్వం కలిగిన విద్యార్థిని విద్యార్థులు వారికి కావలసిన పుస్తకాలను, కాంపిటేషన్ మెటీరియల్ ను భువనగిరి గ్రంథాలయంలో అందుబాటులో వస్తానని హామీ ఇచ్చారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అవేస్ ఛిస్తి కి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు మంగ ప్రవీణ్, మజహార్, జిల్లా గ్రంథాలయం కార్యదర్శి సుధీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం, సంజీవరెడ్డి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు నీలం పద్మ, ఆలేరు, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీ ఆల్ ఇండియా నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ జట్లఎంపిక

**ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ప్రొఫెసర్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ జట్లను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జైపూర్ లోని సురేష్ జ్ఞాన్ విహార్ యూనివర్సిటీలో జనవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ లో ఈ జట్లు పాల్గొంటాయని ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ తెలిపారు. ఈ సెలక్షన్స్ కు చీఫ్ సెలెక్టర్ గా డాక్టర్ ఎస్ సోమేశ్వర్ కుమార్ వ్యవహరించడం జరిగింది . వివిధ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్లు, 60 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## 800 క్వింటాళ్ల గంజాయి స్వాధీనం

మెదక్ జిల్లా, మొగుడంపల్లి మండలం, మాడిగి ఆర్‌టిఎ చెక్‌పోస్ట్ వద్ద 800 క్వింటాళ్ల పట్టుబడింది. పూణె, గోవా రాష్ట్రాలకు చెందిన డిఆర్ఐ స్పెషల్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్న ఈ లారీలో 800 క్వింటాళ్ల గంజాయి ఉన్నట్లు సమాచారం. భారీ ఎత్తున గంజాయిని ముంబైకి తరలిస్తుండగా వెంబడించి పట్టుకున్నారు. ముంబైలో గంజాయి ఎవరికి సరఫరా చేస్తున్నారో అనే విషయం తెలుసుకునేందుకు డిఆర్ఐ స్పెషల్ ఫోర్స్ గంజాయి తరలిస్తున్న లారీని వెంబడించారు.ి ఆర్ఐ ఫోర్స్ తమను వెంబడించడాన్ని గమనించిన లారీ డ్రైవర్ చాకచాక్యంగా చెక్‌పోస్ట్ వద్ద లారీ ఆపి, కాగితాలు చూపించి తర్వాత అక్కడ నుంచి పరారయ్యాడు.

## కమిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

